# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 346 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 23 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఎయిరిండియా విమానంలో మంటలు

### ఢిల్లీలో ల్యాండ్ అయిన కొద్ది సేపటికే ఘటన

న్యూఢిల్లీ, జులై 22 (నమస్తే ఉదయం)

హాంకాంగ్ నుంచి ఢిల్లీలోని ఎయిర్‌పోర్ట్‌లో మంగళవారం దిగిన ఏఐ 315 ఎయిరిండియా విమానంలో మంటలు చెలరేగాయి. విమానం ల్యాండ్ అయిన కొద్ది సేపటికి తోక భాగంలో మంటలంటుకున్నాయి. అదృష్టవశాత్తు ప్రయాణికులు, విమాన సిబ్బంది ప్రమాద ఘటనకు ముందే విమానం నుంచి దిగిపోవటంతో పెద్ద ప్రమాదం తప్పింది. విమానం ఆక్సిలరీ పవర్ యూనిట్ (ఏపీయూ)లో మంటలు వ్యాపించాయని, ప్రయాణికులు విమానం నుంచి దిగిపోతున్న సమయంలో ఇది జరిగిందని ఎయిరిండియా అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. మంటల్లో విమానం బాగా కాలిపోయిందని, పెద్ద ఎత్తున నష్టం వాటిల్లినట్లు సమాచారం.

# పేదలకు పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

### ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం



హైదరాబాద్, జులై 22 (నమస్తే ఉదయం)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ..మిగతా 2లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై

# వెనకడుగు వేయం



### అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధం

### రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు

### కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి


### రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు


### మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జులై 22 (నమస్తే ఉదయం)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడిరది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండిరగ్‌లో ఉంది ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ..మిగతా 2లో



### ఉచిత బస్సు ప్రయాణాలతో

# టీజీఎస్ఆర్టీసీ అరుదైన రికార్డ్

### ఏకంగా రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాలు

### సంబరాలకు సిద్ధమైన ఉద్యోగులు

హైదరాబాద్, జులై 22 (నమస్తే ఉదయం)

తెలంగాణ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నారు. సిటీ ఆర్డీనర్, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఫ్రీ బస్ సౌకర్యం కల్పిస్తుండగా.. ఈ పథకంతో టీజీఎస్ఆర్టీసీ అద్భుతమైన మైలురాయిని అధిగమించింది. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 200 కోట్లకు పైగా మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. ఈ ఉచిత ప్రయాణాల విలువ అక్షరాలా రూ. 6,700 కోట్లుగా నమోదైందని ఆర్టీసీ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తూ 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేసింది. ఆర్టీసీ బస్సు ఎక్కి ..మిగతా 2లో

# టెట్ ఫలితాలు విడుదల



హైదరాబాద్, జులై 22 (నమస్తే ఉదయం)

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.




## ఎంపీటీసీకి గులాబీ..

# జెడ్పీటీసీకి తెలుపు రంగు

రాజేద్రనగర్, జులై 22 (నమస్తే ఉదయం)

ఎంపీటీసీకి గులాబీ..జెడ్పీటీసీకి తెలుపు రంగు..బ్యాలెట్ పేపర్లు కలర్ ఫైనల్..అయ్యిందని అధికారులు తెలిపారు.ఈ మేరకు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.21 ఏళ్లు నిండిన వారు పోటీకి అర్హులని అన్నారు.ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్న వారు కూడా (ముగ్గురు పిల్లలు ఉన్నవారు కూడా) పోటీకి అర్హులేనని వివరించారు.బ్యాలెట్ పేపర్ పై నోటా గుర్తు అని అన్నారు.400 మందికి ప్రిసైడింగ్ అధికారి ఉ ఒడనున్నారని,ముగ్గురు ఎంపీటీసీలకు ఒక రిటర్నింగ్ అధికారి ఉండనున్నట్లు వెల్లడించారు.జెడ్పీటీసీ,ఎంపీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్ కు పోటీ చేసేవారు కచ్చితంగా 21 ఏళ్ల నిండి ఉండాల న్నారు.ఏదైనా గ్రామ సేవలకు గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల అధికారి ఉ ద్యోగి ప్రభుత్వ నిధులనుంచి సహాయం పొందుతున్న ఏదైనా సంస్థలోని ఉద్యోగి శాసనసభ,పార్లమెంటు ఉభయ సభలు చేసిన చట్టం కింద ఏర్పాటు అయిన ఏదైనా సంస్థ కార్యనిర్వాక సభ్యుడు ఉ ద్యోగి,వీరిలో ఎవరు కూడా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులన్నారు.ఇద్దరు పిల్లల కంటే ఎక్కువగా ఉన్నవారు సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేయవచ్చన్నారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో మార్పు తీసుకువచ్చిందని వెల్లడించారు.ఈసారి నోటా గుర్తు సైతం బ్యాలెట్ పేపర్లో ఉండనుందన్నారు.

## భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠం

# క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం

### ముగిసిన టీటీడీ పాలకమండలి సమావేశం

### తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ బోర్డు సమావేశం

### మీడియాకు వివరాలు తెలిపిన టీటీడీ చైర్మన్, ఈవో

### భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం

### ఒంటిమిట్ట రామాలయంలో అన్న ప్రసాదాల కోసం రూ.4.35 కోట్లు

### 142 మంది కాంట్రాక్టు డ్రైవర్ల క్రమబద్ధీకరణ

2



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు వేయం

**మొదటి పేజీ తరువాయి...**

ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీసులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీసులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీసుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

### ఉచిత బస్సు ప్రయాణాలతో

## టీజీఎస్ఆర్టీసీ అరుదైన రికార్డ్

**ఏకంగా రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాలు**

**సంబరాలకు సిద్ధమైన ఉద్యోగులు**

**హైదరాబాద్, జులై 22 (నమస్తే ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నారు. సిటీ ఆర్డీనర్, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఫ్రీ బస్ సౌకర్యం కల్పిస్తుండగా.. ఈ పథకంతో టీజీఎస్ఆర్టీసీ అద్భుతమైన మైలురాయిని అధిగమించింది. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 200 కోట్లకు పైగా మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. ఈ ఉచిత ప్రయాణాల విలువ అక్షరాలా రూ. 6,700 కోట్లుగా నమోదైందని ఆర్టీసీ ప్రకటించింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తూ 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేసింది. ఆర్టీసీ బస్సు ఎక్కి కేవలం ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ తీసుకుంటే సరిపోతుంది. దాదాపు 18 నెలలుగా ఈ పథకం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకానికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి విడుదల చేస్తూ.. పథకం విజయానికి తోడ్పడుతోంది. 'మహాలక్ష్మి' పథకం 200 కోట్ల ప్రయాణాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోల్లో, 341 బస్ స్టేషన్లలో సంబరాలు జరుపనున్నారు. ఈ మేరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు, ఆర్టీసీకి కొత్త బస్సుల అవసరం కూడా పెరిగింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. త్వరలో ప్రభుత్వం కొత్త బస్సుల కొనుగోలుకు కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే పలు జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ నగరానికి ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోనూ ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నట్లు చెప్పారు. ఈ పథకం మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### పేదలకు పథకాల ఫలితాలు అందేలా

## క్షేత్రస్థాయి చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷న్కె ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్గో÷న్కె దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

### భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠం

## క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం


**తిరుమల జులై 22 (నమస్తే ఉదయం)**

తిరుమలలో రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మించేందుకు.. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయించినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలారావు తెలిపారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా పరిపాలనా భవనం నిర్మించాలని నిర్ణయించామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి మంగళవారం సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు ఛైర్మన్ బార్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడిరచారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణంపై చర్చించామని కమిటీ-నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యాయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు-వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుద్ధం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు. ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించనున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 320 ఆలయాలకు మైక్ సెట్లు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.18కోట్ల నిధులు కేటాయించ నున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఒంటిమిట్ట రామాలయంలో ఆగస్టు నుంచి అక్కడ మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. ఏఐ టెక్నాలజీ అమలుకు విధానపరంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బీఆర్ నాయుడు చెప్పారు. దీన్ని అధిగమించేందుకు రెండు ప్రముఖ సంస్థలు కసరత్తు చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఏఐ సాంకేతికత అమలు చేసి భక్తులకు త్వరిగతిన దర్శనం కల్పిస్తామని తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు. అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని, ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తితిదే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టు- నడకమార్గంలో వచ్చేవారికి మెరుగైన వసతులు కల్పిస్తాం. శిలాతోరణం, చక్రతీర్థం సమగ్రాభివృద్ధికి ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ నియామకంపై చర్చించాం. వసతి గదుల కోసం వేచి ఉండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చర్యలు చేపడతాం. తితిదే తరఫున ఆలయాల విస్తరణపై ఆలోచనలు చేస్తున్నాం. శ్రీవారి సేవకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకొస్తున్నాం. డిజిటల్, సోషల్ మీడియా ద్వారా భక్తులకు జరిగే మోసాలను నివారించే అంశంపై చర్చించాం. తితిదేలో 142 మంది కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయించామని తెలిపారు. తిరుమలలో భక్తుల వేచి ఉండేందుకు అనువైన నిర్మాణాలు ఎలా చేయాలనే దానిపై కన్సల్టెన్సీని నియామకం చేపడతాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు విడుదల చేస్తాం. కడపలో వేల సంవత్సరాల చరిత్ర గల శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఈవో తెలిపారు.

## ఈడీ విచారణకు సమయం కావాలి

**నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా**

**హైదరాబాద్, జులై 22 (నమస్తే ఉదయం)**



ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి విచారణకు సమయం కావాలని నటుడు దగ్గుబాటి రానా కోరారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే నేటి విచారణకు రానా దగ్గుబాటి హాజరు కావట్లేదు. ఈ విచారణకు మరింత సమయం కావాలని ఈడీని రానా కోరినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. వీరికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతోంది. ఈ యాప్‌ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీ-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది. రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే యాప్‌ను ప్రమోట్ చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే, రానా పీఆర్ టీమ్ దీనిపై స్పందిస్తూ.. చట్టబద్ధంగా ప్రభుత్వం ఆమోదించిన గేమింగ్ యాప్‌లకు మాత్రమే రానా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాడని ఆ ఒప్పందం 2017లోనే ముగిసిందని అతడి టీమ్ తెలిపింది.



## రాష్ట్రపతితో డిప్యూటీ ఛైర్మన్ భేటీ

**న్యూఢిల్లీ, జులై 22 (నమస్తే ఉదయం)**

రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేయగా మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు- తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ ఛైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్-అఫిషియో ఛైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు. పార్లమెంట్ సమావేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మాన నోటీసును అంగీకరించిన ఆయన.. ప్రక్రియను వివరించారు. జస్టిస్ శేఖర్ యాదవ్‌పై సమర్పించిన అభిశంసన నోటీసులో ఒక ఎంపీ డబుల్ సంతకంపై విచారణను చేయనున్నట్లు- తెలిపారు. అయితే, ఆరోగ్య కారణాలు పేర్కొంటు ఆయన తక్షణం అమలులోకి వచ్చేలా ఆయన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన రాజీనామా లేఖలో వైద్యుల సూచన మేరకు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేందుకు రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు.ఆయన మార్చిలో ఎయిమ్స్‌లో చేరారు. ఆ తర్వాత వైద్యులు ఆయనను ఢిల్లీ వెలుపలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కుమావున్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేదికపైనే స్పృహ కోల్పోయారు. ఆ రోజు వేడి పరిస్థితులు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆయన కేరళలో పర్యటించారు. ఈ సమయంలో ఆరోగ్యం క్షీణించగా.. భార్య ఆయనకు అండగా ఉన్నారు. జూలై 17న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన భార్య మంచినీళ్లు తీసుకువచ్చి ఇవ్వగా పరిస్థితి మెరుగైంది. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనల మేరకు కీలక బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు- తెలుస్తున్నది.



వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్లకు సూచనలు చేస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్



మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షిస్తున్న కలెక్టర్ సంతోష్, అధికారులు

### అభివృద్ధి, సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో

## ప్రజలకు చేరే విధంగా అధికారులు పనిచేయాలి

**వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్లకు సూచించిన మంత్రులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 22(నమస్తే ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయదానికి అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఇబ్బంది కలగకుండా పూర్తి చర్యలు చేపడుతున్నామన్నారు. భూభారతిలో నమోద్కెన దరఖాస్తులను నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ దీప్తి కలెక్టర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పూజలు..తొట్టెల ఊరేగింపు

## శివరాం పల్లి, బాబుల్ రెడ్డి నగర్ లో అమ్మవారికి పూజలు చేసిన నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

బుద్వేల్, జూలై 22(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు అమ్మవారి ఆలయాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఘటాల ఊరేగింపు,తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శివరాంపల్లి దళిత బస్తి పోచమ్మ దేవాలయం, శివరాంపల్లిలో మూడు గుళ్ల ఆలయం,బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయాలలో జరిగిన అమ్మవారి ఘటాల ఊరేగింపు ఉత్సవాలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... బోనాలను తెలంగాణ రాష్ట్ర అధికార పండుగగా ప్రకటించింది తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.ఘటాల ఊరేగింపులు కనుల పండువగా సాగాయి.ఆ ఘట్టాలను



శివరాంపల్లిలో జరిగిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి, రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ తదితరులు

తిలకించిన భక్తులు తన్మయత్వం పొందారు.ఘటాల ఊరేగింపులో పోతురాజుల నృత్యాలు, బ్యాండ్ మేళాలు,యువత కేరింతలు, డప్పుచప్పుళ్ల భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది ఘటాల ఊరేగింపు చేస్తామని నిర్వాహకుడు సురేష్ తెలిపారు.ఈ ఘటాల ఊరేగింపులో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.ఊరేగింపును పురస్కరించుకుని పోలీసుశాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్,పడమటి శ్రీధర్ రెడ్డి,మడూరి ప్రభాకర్ రెడ్డి,రాగిచెట్టి ఆనంద్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు నాగని సురేష్,జీవన దాస్,గద్దల విజయ్ కుమార్,దాసరి రమేష్,నర్సింగ్ రావు,యాదయ్య,గడ్డం శంకర్,దేవరాజు,సుభాష్,సాయి సుమిత్,తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై22(నమస్తే ఉదయం)గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో 2025 - 2026వ విద్యా సంవత్సరానికి వివిధ సబ్జెక్టులలో విద్యాబోధనకు అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మీనాక్షి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో తెలుగు- 1, కామర్స్ - 2, కంప్యూటర్ సైన్స్-1, చరిత్ర-1. పొలిటికల్ సైన్స్-1. జువాలజి - 1. పోస్టులు ఖాళీలకు ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 25 సాయంత్రం 5 గంటలలోపు కళాశాలలో తమ అర్హత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్తులు సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55 మార్కులు కలిగివుండాలని, ఎస్ సి, ఎస్ టి అభ్యర్థులు కనీసం 50 మార్కులు కలిగి వుండాలని నెట్, సెట్, పీహెచ్ డి అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అలాగే డిగ్రీ కళాశాల స్థాయిలో బోధన అనుభవం పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ధరకాస్తులు ధరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 28న ఉదయం 10 గంటల ప్రియదర్శిని డిగ్రీ కళాశాల, ఎంఏఎల్ డి కళాశాలలో ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు.






పారిశుధ్య సిబ్బందినుద్దేశించి మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

# వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు

## సమీక్షా సమావేశంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్

బుద్వేల్, జూలై 22 (నమస్తే ఉదయం): వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ వెల్లడించారు.సర్కిల్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఏలు,ఏఎంఓహెచ్,లతో స్థానికంగా సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా డీసీ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...స్థానికంగా పారిశుధ్య సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.వర్షాల నేపథ్యంలో ఎక్కడ సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారి పారిశుద్ధ్య నిర్వాహణలో ఎస్ఎఫ్ఏలుడ ఎస్.జవాన్లకు బాధ్యతలను నిర్ణయించారు.ఆదేశాలు పాటించకపోతే సిబ్బందిపై జరిమానాలు విధించబడతాయని వెల్లడించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరమైతేనే బయటకు రావాలని,లేదంటే ఇంటికే పరిమితం కావాలని ప్రజలకు సూచించారు.అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని డిసి రవికుమార్ ఆదేశించారు.రోడ్డుపై నిలిచిన వీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు మహిళా శక్తి రుణాల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



# మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

కేటిదొడ్డి, జూలై 22(నమస్తే ఉదయం)మహిళలను కోటీశ్వరులను చేయాలన తపనతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో మహిళ సంఘాల సభ్యులతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. మహిళా శక్తి సంబరాల్లో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, రుణాల బీమా, ప్రమాద బీమా చెక్కులు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలు తీసుకున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.600 కోట్లు వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని, అందుకుగాను రూ.300 కోట్లు ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కేటిదొడ్డి మండలంలో 337 మహిళా సంఘాల సభ్యులకు రూ. 34.61 లక్షల వడ్డీ లేని రుణాలను చెక్కుల రూపంలో అందజేశారు. రుణాల భీమా, ప్రమాద భీమా కిందా ఇద్దరి మహిళలకు రూ.11.87లక్షలు చెక్కును అందజేశారు. ఇందిర మహిళ శక్తి పథకం కిందా 30 సంఘాలకు రూ.3.30 కోట్లు లోన్ ఇప్పించినట్లు తెలిపారు. మండలంలో అర్హులకు రేషన్ కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగిందన్నారు. అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్"కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ హనుమంతుఅడిషినల్ డీఆర్డీఓ శ్రీనివాసులు, కేటిదొడ్డి తహసీల్దార్ హరికృష్ణ, డీపీఎం కు సలోని, రుతమ్మ, అరుణ , మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు రమేష్ నాయుడు, ఉరుకుంద, టీచర్ గోవిందు, చంద్రశేఖర్, వెంకన్న గౌడ్, యుగంధర్ గౌడ్, శేఖర్ రెడ్డి, రాజేష్ , ఆంజనేయులు, తిక్కన్న, రంగారెడ్డి, భగవంతు, వెంకటేష్ గౌడ్, ఖాజా, మల్లేష్ గౌడ్, వెంకటపురం గోపి, వెంకటేష్ తిమ్మప్ప, కాసిం, వీరేష్, మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

# వైభవంగా తొట్టెల ఊరేగింపు

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో మూడోరోజు జాతర..

## పాల్గొన్న బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్

బుద్వేల్, జూలై 22 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఆషాఢ మాసం బోనాల తొట్టెల ఊరేగింపులు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో నిర్వహించిన "ఆషాడ మాసం బోనాల పండుగ" సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ బొడ్రాయి నల్ల పోచమ్మ టెంపుల్ అమ్మవారి వెండి తొట్టెల, సాయిబాబానగర్,మధుబన్ కాలనీలోని పలు అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని,అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.దీంతో పాటు ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని,ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఇంత మంచి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు యువకులకు, అభినందించి పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్లోని పలు ముఖ్య నాయకులు బుచ్చిరెడ్డి,రమేష్ రెడ్డి,సంతూ గౌడ్,నరసింహారెడ్డి,తలారి చిన్న,భూషణ్, శివ, అంకిత్,బస్తీలలో ముఖ్య నాయకులు,దేవాలయ కమిటీ సభ్యులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 24వ తేదీన అమ్మవారి ఒడిబియ్యం ప్రసాదం పంపిణీ

బుద్వేల్, జులై 22(నమస్తే ఉదయం): తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ఆషాఢమాసం బోనాలు అద్దం పడుతాయని రాజేంద్రనగర్ శ్రీ ఈదమ్మ శ్రీ భూలక్ష్మమ్మ దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ ఈదమ్మ శ్రీభూలక్ష్మమ్మ దేవాలయంలో అమ్మవారి ఒడిబియ్యం ప్రసాదం పంపిణీ కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 24వ తేదీ గురువారం అమావాస్య రోజున మధ్యాహ్నం ఒంటి గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహా ప్రసాదం ఉంటుందని,భక్తులందరూ తీర్థ ప్రసాదం తీసుకొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.



రాజేంద్రనగర్ ఎన్ ఐ ఆర్ డీ పీ ఆర్ చౌరస్తా లో ఉన్న ఈదమ్మ, భూ లక్ష్మమ్మ దేవాలయం

# బాబుల్ రెడ్డి నగర్ ఉమ్మడి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా సెంట్రింగ్ శంకర్

బుద్వేల్, జూలై 22(నమస్తే ఉదయం): ఉమ్మడి దేవాలయ కోర్ కమిటీ సభ్యులు ఉమ్మడి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా సెంట్రింగ్ శంకర్ ను ఏకగ్రీవంగా ఎంపికచేశారు. కార్యదర్శి గా కింగిరి శేఖర్, కోశాధికారిగా ప్రకాష్, కోర్ కమిటీ సభ్యులు గా మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్, సోమ శ్రీనివాస్ గుప్తా, బెల్లంపల్లి వెంకటేష్, పోతురాజు మల్లేష్, ఎల్.క్రిష్టప్ప, లక్ష్మణ్, పటక్ మల్లేష్ లు నియమితులైనారు. ఈ సందర్భంగా ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ...గుడి పరిశుభ్రతతో పాటు గుడికి ఆదాయం వచ్చే విధంగా కృషిచేసి దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులం శాయ శక్తుల కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా తమ మీద నమ్మకం ఉంచి ఉమ్మడి దేవాలయ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించిన కోర్ కమిటీ సభ్యులకు ఎప్పుడు రుణపడి ఉంటానని,వారి మాట చూచా తప్పకుండా పాటిస్తానని,దేవాలయ ఆవరణలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు ఉండదని,దేవాలయానికి వచ్చే భక్తులకి ప్రశాంతకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేష్,రాజ్ కుమార్,బి కుమారస్వామి,అంజి,రాజ్ కుమార్,రవి,వెంకటరమణ గుప్తా,కిషోర,బాల్ రాజ్,ఓం ప్రకాష్,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేడు పాఠశాలలు,జూనియర్ కాలేజీల బంద్

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల బంద్



రాజేంద్రనగర్,జూలై 22 (నమస్తే ఉదయం) రాష్ట్రంలోని పాఠశాలలు,జూనియర్ కాలేజీల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.దీంతో బుధవారం విద్యాసంస్థలు బంద్ కానున్నాయి.ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐడీఎస్ఓ, ఏఐఎస్‌బీ,ఏఐఎఫ్‌డీఎస్, ఏఐపీఎస్‌యూ విద్యార్థి సంఘాలు బంద్‌ను పాటించను న్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టుల భర్తీ,మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, స్కాలర్‌షిప్‌ల విడుదల వంటి పలు డిమాండ్లతో విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన బాట చేపట్టనున్నారు.

**డిమాండ్లు ఇవి..**

ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి,
ఖాళీగా ఉన్న టీచర్,ఎంఈవో,డీఈవో పోస్టులు భర్తీ చేయాలి,
ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి,
పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి.
అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు ఇవ్వాలి,
పెండింగ్ మెస్,కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలి అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలి.
గురుకులాల్లో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి.
బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి.
విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్‌పాసులు ఇవ్వాలి.
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి.
ఎన్ఈపీ తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి.



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా హార్టికల్చర్ అధికారి అక్బర్

# ఆయిల్ ఫామ్‌తో బంగారు భవిష్యత్తు

## జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 22(నమస్తే ఉదయం)ప్రతి రైతు ఆయిల్ ఫాం పంట సాగు ద్వారా బంగారు భవిష్యత్తు పొందవచ్చునని జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, ఆయిల్ పేడ్ జిల్లా ఇన్ ఛార్జి శివనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం బీచుపల్లి లోని టీజీ ఆయిల్ పేడ్ నర్సరీ ఆవరణలో ఉద్యాన శాఖ, టీజీ ఆయిల్ ఫెడ్ సహకారంతో జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలోని వివిధ క్షేత్రస్థాయి అధికారులకు సాగుపై అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, డివిజనల్ ఉద్యాన అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 3500 ఎకరాలు ఆయిల్ ఫామ్ పంట సాగు లక్ష్యంగా కేటాయించడం జరిగిందన్నారు ఈ లక్ష్యాన్ని ఉద్యాన శాఖ, టీజీ ఆయిల్ ఫెడ్ పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖల సమన్వయంతో పూర్తి చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ పంట అనేది ఒకసారి వేసుకుంటే 30 సంవత్సరాల వరకు రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉండి అకాల వర్షాలకు, వడగండ్లకు ఈ పంటకు ఎలాంటి నష్టం జరగకుండా సుస్థిర దిగుబడులకు అవకాశం ఉంటుందన్నారు. ఈ పంటలో అంతర పంటలతో అదనపు ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ చట్టం 1993 ప్రకారం ప్రతినెల నిర్దేశించిన ధరకు కంపెనీ కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. నాణ్యమైన మొక్కలను ప్రభుత్వపరంగా రైతులకు కేవలం 20 రూపాయలకు అందజేయడం జరుగుతుందన్నారు ఎస్సీ ఎస్టీ రైతులకు 100 డ్రిప్ సదుపాయంతో సన్నా,చిన్న కారు రైతులకు 90 శాతం, పెద్ద కారు రైతులకు 80 శాతం సబ్సిడీపై అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పంట నిర్వాహణకు 2100, అంతర పంటలకు 2100 ఇలా ఒక ఎకరానికి 4200 ప్రతి సంవత్సరం రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు నాలుగు సంవత్సరాల గాను 16,800 రైతులు సబ్సిడీ ద్వారా పొందవచ్చునన్నారు రైతులకు ఎలాంటి మార్కెటింగ్ ఇబ్బందులు లేకుండా [illegible]

# సిగరెట్ల చోరీ కేసులో నిందితులు అరెస్టు



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 22(నమస్తే ఉదయం) సిగరెట్ కార్టున్ల చోరి కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.15లక్షల విలువైన సిగరెట్లు, రెండు సెల్ పోన్ లు, ఒక ఇకో వాహనాం స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రతన్ లాల్, బీర్బల్, బిప్లయ్ జగ్లీష్ ముగ్గురు కలిసి డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ముగ్గురు నిందితులు మారుతి సుజుకి ఎకో వాహనం నెంబర్ కేఏ 22పి-4306 లో వచ్చి అయిజ కేంద్రంలో రెక్కి నిర్వహించారు. దుకాణాలకు సిగరెట్లు ఎక్కడ నుంచి సరఫరా అవుతాయని పలు షాప్‌లలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జయలక్ష్మీ ఏజెన్సి ద్వారా సిగరెట్లు సరఫరా అవుతాయని తెలుసుకొని ఈనెల 12న తెల్లవారుజామున జయలక్ష్మీ ఏజెన్సి షట్టర్ తాళాలు పగలగొట్టి అందులో ఉన్న రూ. 18 లక్షల విలువైన సిగరెట్ కార్టూన్లు దొంగలించారు. ఈనెల 12న ఏజెన్సీ షట్టర్ తాళాలు పగులగొట్టి ఉండటాని గమనించిన స్థానికులు షాప్ ఓనర్ ను సమాచారం అందించారు. షాప్ ఓనర్ బి.వినయ్ కుమార్ తన షాపులో రూ.18లక్షలు సిగరెట్లు కార్టున్లు ఎత్తుకెళ్లారని గుర్తించి, అయిజ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అయిజ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గద్వాల డీఎస్పీ వై.మొగిలయ్య ఆదేశాల మేరకు శాంతినగర్ సీఐ టాటా బాబు, అయిజ ఎస్ఐ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో చోరీకి వినియోగించిన కారును రాయచూరు పరిసరాలలో తిరుగుతుండగా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. చోరీకి పాల్పడిన రతన్ లాల్, జగ్లీష్ లను అదుపులో తీసుకుని వారి నుంచి రూ. 15 లక్షల సిగరెట్లు కార్టున్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తమ ఖర్చుల కోసం కొంత సిగరెట్లు తీసుకొని బళ్లారిలో విక్రయించడానికి వెళ్లిన బిర్బల్ బిప్లయ్ పరారీలో ఉన్నట్లు త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ చూపిన అయిజ ఎస్ఐ పి. శ్రీనివాస రావు, ఐటి సెల్ ఎస్సై షకూర్, హెడ్ కానిస్టేబుల్ రంజిత్, కానిస్టేబుల్ ప్రసాద్, గోవిందు, రవి కుమార్, హెూంగార్డు శ్రీను, మరియు ఐటి సెల్ సిబ్బందిని జిల్లా ఎస్ పి అభినంధించారు.

# గొప్ప పరిపాలన మార్గదర్శకుడు వీఎస్ అచ్చితానందన్

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ



గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 22 (నమస్తే ఉదయం)పరిపాలన విధానాలలో ప్రభుత్వాలకు, ప్రజాప్రతినిధులందరికీ మార్గదర్శకంగా నిలిచిన గొప్ప పాలన మార్గదర్శకుడు వీఎస్ అచ్చితానందన్ అని, అతను అందించిన సేవలను దేశం మరిచిపోదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేరళ రాష్ట్రంలో భూ సంస్కరణలు పకడ్బందీగా అమలుచేసి, భూమిలేని పేదలందరికీ భూమిని పంచిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ వివిఎస్ అచ్యుతానందన్ అని కొనియాడారు. పాలన ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులను భర్తీ చేసి, ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేలా పరిపాలన విధానాలను రూపొందించిన పాలన మార్గదర్శకుడు వి.ఎస్ అచ్యుతానందన్ అని కొనియాడారు. నాటి కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణ చేస్తుంటే, కేరళ రాష్ట్రంలో మాత్రం ప్రభుత్వ ఆధ్వర్యంలో నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం అచ్యుతానందన్ ప్రయత్నం చేశారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనాన్ని చట్టబద్ధం చేసి,అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం ప్రయత్నించారని అన్నారు. ముఖ్యమంత్రి హెూదా లో ఉన్న పార్టీ కార్యకర్తలకు నిరంతర అందుబాటులో ఉంటూ, కార్యకర్తల అండగా ఉండేవారని అన్నారు. నిరాడంబరత,నిబద్ధత, నిజాయితీలతో జీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి,పార్టీ సిద్ధాంతాల కోసం నిరంతరం పనిచేసినటువంటి మహోన్నత వ్యక్తి వీయస్ అచ్చితానందన్ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.అచ్యుతానందన్ స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు కార్మిక వర్గ ఐక్యతకు,మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాల ద్వారా ప్రజలను, కార్మికులను సంఘటితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రంగన్న, బాలకృష్ణ, విష్ణు, రామాంజనేయులు, నరసింహ, ఎల్లప్ప, లక్ష్మన్న,కృష్ణ, వీరేష్, బాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

## అభివృద్ధి నిర్మాణ పనులలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదు

## హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కూకట్‌పల్లి, జూలై 22 (నమస్తే ఉదయం) అధికారులు వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ డ్రైనేజీ లీకేజ్ అవుతున్నాయో వాటిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువు వద్ద అలుగు తూము నిర్మాణం, వ్యర్థ నీరు పైప్ లైన్ మిగిలిపోయిన పనులను ఇరిగేషన్ అధికారులు, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ ఈ లక్ష్మినారాయణ, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి సూపర్వైజర్ నరేంద్ర, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై లోక్ సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



పార్లమెంట్‌లో ప్రసంగిస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ జులై 22 (నమస్తే ఉదయం బ్యూరో): తెలంగాణలో పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి సంబంధించిన పురోగతిని కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో వెల్లడించింది. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ పరిశ్రమ అంతర్గత కేంద్ర శాఖ మంత్రి జితిన్ ప్రసాద్ వివరణ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం, పెట్టుబడులను ఆకర్షించడం స్థానికులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం లక్ష్యంగా ఈ కారిడార్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం ద్వారా వ్యూహాత్మక ప్రణాళికను అమలు చేస్తూ పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టుల స్థితిగతులు, అమలులో ఉన్న కార్యాచరణ ప్రణాళికలను వాటి పురోగతిపై త్వరలో మరింత సమాచారం వెల్లడిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ అభివృద్ధి దేశవ్యాప్తంగా పారిశ్రామిక కనెక్టివిటీని మెరుగుపరచడంలో భాగంగా, భారత ప్రభుత్వ సమగ్ర ఆర్థిక దృక్పథానికి అనుగుణంగా సాగుతోందని మంత్రి వివరించారు. పారిశ్రామిక కారిడార్ల పురోగతిపై కేంద్రం నిరంతరం రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయాన్ని కొనసాగిస్తోందని తెలియజేశారు.ఈ ప్రకటనపై స్పందించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కోసం కేంద్రం సహకారం కొనసాగాలని ఆశించారు. పారిశ్రామిక కారిడార్ల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలతో పాటు, ప్రాంతీయ అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కాజీపేటకు మహర్దశ

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి


## 2 కోట్ల నిధులతో కాజీపేట నుంచి సోమిడి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

వరంగల్ జూలై 22 (నమస్తే ఉదయం బ్యూరో): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో కాజీపేటకు మార్దశ ఏర్పడిందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు .మంగళవారం సోమిడి జంక్షన్ లో రూ.2 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న కాజీపేట నుంచి సోమిడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యంతో కాజీపేట అభివృద్ధి కుంటుపడిందని విచారం వ్యక్తం చేశారు.రెండు డివిజన్ల నడుమ ఉండే ప్రధాన రహదారి కావడంతో ప్రజా రవాణాకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో కాజీపేట్ నుంచి సోమీడి వరకు రోడ్డు పనులను చేపట్టామని అన్నారు.గతంలో కొంత మేరకు జరిగిన పనులను ఇప్పుడు పూర్తి స్థాయిలో చేపట్టామని తెలిపారు.నగర అభివృద్ధిలో కార్పొరేషన్, కూడా సమన్వయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సోమిడి జంక్షన్ అభివృద్ధికి రానున్న రోజుల్లో నిధులు కేటాయించి సుందరికరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉంది: జిల్లా కలెక్టర్



వరంగల్ జిల్లా 22 (నమస్తే ఉదయం బ్యూరో): వరంగల్ జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని ,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. మంగళవారం వరంగల్ జిల్లా లోని నల్లబెల్లి సొసైటీని కలెక్టర్ తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అందరూ ఒకేసారి రావడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు . విక్రయ కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నట్లు తెలిపారు. యూరియాను బ్లాక్ చేసిన అధిక ధరలకు విక్రయించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# సమర్థవంతంగా పన్నులు వసూలు చేపట్టాలి: బల్దియా కమిషనర్

వరంగల్ జులై 22 ( నమస్తే ఉదయం బ్యూరో): వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని వీడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో పన్నుల పురోగతిపై రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు .పన్ను వసూలు సమర్థవంతంగా చేపట్టడానికిసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ,డిప్యూటీ కమిషనర్, పనుల అధికారి పాల్గొన్నారు.

# శ్రీ తలుపులమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్‌పల్లి, జూలై 22 (నమస్తే ఉదయం) శ్రీ తలుపులమ్మ తల్లి ఆశీస్సులు కూకట్ పల్లి డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు.ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ లోని అవీబీ పురం లోని శ్రీ తలుపులమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# బేగంపేట్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

## హాజరైన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



కూకట్‌పల్లి, జూలై 22 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బేగం పేట్ పరిధి లో మాతాజీ నగర్ లోని నల్లపోచమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకురాలు రాధ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, విశాల్ సుధాం, అరుణ్, పర్వేజ్, శివ చౌదరి, మధురి రాము, వాసు, రమణ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించాలి

## నియోజకవర్గ కార్పొరేటర్ల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 22 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని నియోజకవర్గ కార్పోరేటర్లకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉన్న ఎడల వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎక్కడైనా డ్రైనేజ్, రోడ్లు మంచినీటి సమస్య ఉన్న ఎడల నిత్యం ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకుని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు, మహేశ్వరి శ్రీహరి, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏషియన్ ట్రోఫీకి ఎంపికైన చాణస్య గౌడ్



పహాడీ షరీఫ్, జూలై 22(నమస్తే ఉదయం) జలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లికి గ్రామానికి చెందిన యువ ప్రతిభావంతులైన ఐస్ స్పీడ్ స్కేటర్ ఈరంకి చానస్య, ఆసియా ట్రోఫీ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ పోటీకి ఎంపిక కావడం ద్వారా అద్భుతమైన ఘనత సాధించింది. బోర్న్ టూ స్కేట్ అకాడమీ ప్రధాన కోచ్ సయీద్ సఫీ గారి శిక్షణ లో ప్రపంచ స్థాయి స్కేటర్ గా ఎదుగుతుంది చాణస్య ప్రస్తుతం శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో ఉన్న డిపిఎస్ ఏరోసిటీ లో చదువుతున్న చనస్య, ఆగస్టులో డెహ్రాడూన్‌లో జరగనున్న ఈ పోటీలో ఆసియ దేశాలు అయినా చైనా ,సింగపూర్ ,మలేసియా ,వియత్నాం ,జపాన్ ,కొరియా మరికొన్ని దేశాలు ఈ పోటీలో పాల్గొంటున్నవి ఈ పోటీలో చాణస్య తెలంగాణ నుండి భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. చనస్య ఎంపిక ఆమె కృషి, అంకితభావం మరియు క్రీడ పట్ల మక్కువకు నిదర్శనం. ఆమె విజయం ఆమె కుటుంబం, గ్రామం కోచ్‌లకు గర్వకారణం. చనస్య కోచ్‌లు సయ్యద్ అఫ్సన్ మరియు సయ్యద్ సఫీ ఆమె విజయంలో కీలక పాత్ర పోషించారు మరియు ఆమె ఎంపికకు ఆమెను అభినందించారు.ఆసియా ట్రోఫీ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ పోటీ ఆసియా అంతటా అగ్రశ్రేణి స్కేటర్లను ఒకచోట చేర్చే ప్రతిష్టాత్మక కార్యక్రమం. ఈ కార్యక్రమంలో చనస్య పాల్గొనడం ఆమె స్కేటింగ్ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి, మరియు ఆమె అంతర్జాతీయ వేదికపై బలమైన ముద్ర వేయాలని భావిస్తున్నారు.ఈరంకి చానస్య రాబోయే పోటీలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె కుటుంబానికి, గ్రామానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశిస్తున్నాము.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733